# పంపిణీ

1. అర్థశాస్త్రంలో పంపిణీ అంటే

జ. ఉత్పత్తికారకాలకు ప్రతిఫలాలను పంచుట

2. ఉపాంత ఉత్పాదకత పంపిణీ సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది?

జ. జె.బి.క్లార్క్

3. ఏ పోటీలో ఉపాంత కారకాల ప్రతిఫలం దాని ఉపాంత ఉత్పత్తికి సమానం?

జ పరిపూర్ణ పోటీలో

4. ఒక ఉత్పత్తి కారకం అదనపు యూనిట్‌ను నియమిస్తే మొత్తం ఉత్పత్తిలో వచ్చే పెరుగుదలను ఏమంటారు?

జ. ఉపాంత ఉత్పాదకత

5. ఒక ఉత్పత్తి కారకం ధర దేనిపై ఆధారపడి ఉంటుంది?

జ. డిమాండ్, సప్లయ్‌పై

6. ఉత్పత్తిదారుడి లాభాలు గరిష్ఠంగా ఎప్పుడు ఉంటాయి?

జ. అన్ని ఉత్పత్తి కారకాల ఉపాంత ఉత్పాదకత సమానమైనపుడు

7. శ్రామిక దోపిడి అంటే

జ. శ్రామికునికిచ్చే వేతనం కన్నా అతనిని నియమించడం వలన సంస్థకు వచ్చే అదనపు రాబడి స్థితి ఎక్కువగా ఉండడం

8. సంప్రదాయ ఆర్థిక బాటక సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది?

జ. డేవిడ్ రికార్డో

9. వైవిధ్యం వలన ఏర్పడే మిగులను భాటకంగా వివరించింది?

జ. డేవిడ్ రికార్డో

10. కృత్రిమ భాటకం ఏ కాలానికి సంబంధించింది?

జ. స్వల్పకాలం

SAKSHI

11. కృత్రిమ భాటకం అనే భావన వివరించింది?

జ. మార్షల్

12. ఆధునిక భాటక సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టింది?

జ. జోన్‌రాబిన్‌సన్

13. బదిలీ సంపాదన అనే భావన ప్రవేశపెట్టినవారు?

జ. బెన్‌హామ్, జోన్‌రాబిన్‌సన్

14. భాటకం ధరలో భాగం కాదు అని చెప్పింది?

జ. డేవిడ్ రికార్డో

15. కృత్రిమ భాటకం అంటే?

జ. స్వల్ప కాలంలో మానవ నిర్మితమైన భవనాలు, యంత్రాల సప్లయ్ స్థిరంగా ఉన్నప్పుడు డిమాండ్ పెరగడం వలన ఏర్పడే ధర

16. ఉపాంత భూమి అంటే?

జ. మిగులు అందించలేని భూమి

17. సేద్యం చేయగా వచ్చే ఫలసాయంలో భూస్వామికి ఇచ్చే భాగమే భాటకం అని వివరించింది?

జ. రికార్డో

18. వాస్తవిక వేతనం లేదా నిజ వేతనం అంటే?

జ. వస్తు, సేవల రూపంలో ఉన్న వేతనం

19. ఉపాంత ఉత్పాదకత వేతన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది?

జ. క్లార్క్

20. జీవనాధార వేతన సిద్ధాంతాన్ని తెలిపినది?

జ. ఆడమ్‌స్మిత్

21. వేతన నిధి సిద్ధాంతాన్ని తెలిపింది?

జ. జె.ఎస్.మిల్

22. కనీస వేతనాల సిద్ధాంతాన్ని తెలిపినది?

జ. శ్యామ్యూల్‌సన్

23. శ్రామికుల జీవన ప్రమాణాన్ని ఏ వేతనం నిర్ణయిస్తుంది?

జ. వాస్తవిక వేతనం

24. ధరలు పెరిగినపుడు వాస్తవిక వేతనం?

జ. తగ్గుతుంది

25. శ్రామికులు దాచి ఉంచిన సైనికుల వంటి వారని పేర్కొన్నది?

జ. కార్ల్‌మార్క్స్

26. అర్థశాస్త్రంలో ప్రతిఫలాన్ని ఆశించి చేసే ప్రతి పనిని ఏమంటారు?

జ. శ్రమ

27. కీన్స్ అభిప్రాయంలో వడ్డీ అంటే?

జ. ద్రవ్యత్వాభిరుచి విడనాడినందుకు ఋణదాతకు ఇచ్చే ప్రతిఫలం

28. కీన్స్ అభిప్రాయంలో వడ్డీ రేటు నిర్ణయించేది?

జ. ద్రవ్యానికి ఉన్న డిమాండ్, సప్లయ్‌లు

29. ఏ మార్కెట్‌లోనైనా మూలధనాన్ని ఉపయోగించినందుకు ఇచ్చే ధరను వడ్డీ అని పేర్కొన్నది?

జ. సెలిగ్మన్

30. అప్పు తీసుకున్న ద్రవ్యానికి ఇచ్చే ధరను వడ్డీ అని పేర్కొంది?

– కైరన్ క్రాస్

31. ద్రవ్యత్వాభిరుచి వడ్డీ సిద్ధాంతాన్ని వివరించింది?

జ. కీన్స్

32. ద్రవ్యత్వాభిరుచి అంటే?

జ. ద్రవ్యాన్ని నగదుగా ఉంచుకోవాలనే ప్రజల కోరిక

33. మూలధన సేవలకు మాత్రమే ఇచ్చే వడ్డీని ఏమంటారు?

జ. నికరవడ్డీ

34. నిరీక్షణ వడ్డీ సిద్ధాంతాన్ని వివరించింది?

జ. మార్షల్

35. వడ్డీని పరిత్యాగానికి ప్రతిఫలంగా పేర్కొంది?

జ. నాసూసీనియర్

36. కాలాభిరుచి వడ్డీ సిద్ధాంతాన్ని వివరించింది?

జ. ఫిషర్

37. సమగ్ర సమతౌల్య వడ్డీ రేటును వివరించింది?

జ. వాల్రస్

38. మానవ నిర్మితమైన ఉత్పత్తి సాధనం?

జ. మూలధనం

39. వ్యవస్థాపకుని సేవలకు, కృషికి లభించే ప్రతిఫలాన్ని ఏమంటారు?

జ. లాభం

40. స్థూల లాభం అంటే?

జ. వ్యవస్థాపకుడికి వచ్చే మొత్తం రాబడి నుంచి వ్యయాన్ని తీసివేయగా మిగిలింది.

41. కేవలం వ్యవస్థాపకుడి సేవలకు ఇచ్చే ప్రతిఫలం

జ. నికర లాభం

42. నష్ట భయలాభ సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది?

జ. హాలే

SAKSHI

43. నవకల్పన లాభ సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది?
జ. షుంపీటర్

44. అనిశ్చితతత్వ లాభ సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది?
జ. ఆచార్య నైట్

45. చలన తత్వలాభ సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది?
జ. జె.బి.క్లార్క్

46. భీమా చేయలేని నష్ట భయాన్ని భరించే సంసిద్ధతే ఉద్యమదారుడి ముఖ్య విధి అని పేర్కొంది?
జ. నైట్

SAKSHI